'ఆదర్శ'లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

బషీరాబాద్, జనవరి 12: ఆదర్శ పాఠశాలలో 2024-2025 సంవత్సరానికి గాను ఆరోతరగతిలో పూర్తిస్థాయి ప్రవేశాలు, పైతరగతుల్లో ఖాళీల భర్తీకి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బషీరాబాద్ ఆదర్శ పాఠశాలప్రిన్సిపాల్ అల్తామాస్‌జహంగీర్ శుక్రవారం తెలిపారు. ఆన్‌లైన్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆరోతరగతిలో 100 సీట్లు, ఏడు నుంచి పదోతరగతి వరకు మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.



'పతంగుల' సంబురం..
కావొద్దు విషాదం

నిషేధిత చైనా మాంజాతో పొంచి ఉన్న ముప్పు

విచ్చలవిడిగా చైనా మాంజాల విక్రయాలు

గాలిపటాలు ఎగరేయడంలో జాగ్రత్తలు తప్పనిసరి

సంక్రాంతి సెలవులు రావడంతో గాలిపటాల సందడి మొదలైంది. ఎక్కడ చూసినా రంగురంగుల పతంగులు కనువిందు చేస్తున్నాయి. పిల్లలంతా ఒకచోట చేరి వాటిని ఎగురువేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. కానీ, పతంగులను ఎగురవేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోక పోతే ప్రమాదం పొంచి ఉంది. వినోదం కాస్తా విషాదంగా మారే అవకాశం ఉంది. విద్యుత్ తీగలకు చిక్కుకున్న గాలిపటాలను తీయడానికి ప్రయత్నించి పలువురు మృతిచెందిన ఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి. పతంగులను ఎగురవేస్తూ భవనాలపైనుంచి కిందపడి ప్రాణాలు పోగొట్టుకున్న వారూ ఉన్నారు. అందుకే పిల్లలు పతంగులను ఎగురువేసే సమయంలో పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి అవసరం.



- వివరాలు 7లో..

- వికారాబాద్ జిల్లాలో లక్ష్యంలో 21 శాతానికి మించని సేకరణ
- మేడ్చల్ జిల్లాలో ముగిసిన కొనుగోళ్లు
- బయట మార్కెట్‌లో మద్దతు ధర కంటే అధిక ధర చెల్లింపు
- పోటీ పడి కొనుగోలు చేసిన వ్యాపారులు, రైస్‌మిల్లర్లు
- కొనుగోలు కేంద్రాల్లో అమ్మేందుకు ఆసక్తి చూపని రైతులు



లక్ష్యం చేరేనా?

ధాన్యం సేకరణకు మూడు రోజులే గడువు

మరో మూడు రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ముగియనున్నాయి. కొద్ది రోజులుగా కొనుగోలు కేంద్రాలకు వడ్లు రావడం చాలా వరకు తగ్గింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం వరకు కొనసాగించి ఆ తరువాత మూసివేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ నిర్ణయించింది. ఇదిలా ఉంటే ఈ సారి వానాకాలం సీజన్‌లో నిర్దేశించుకున్న ధాన్యం సేకరణ లక్ష్యంలో 21శాతం కూడా సేకరించకపోవడం గమనార్హం.

వికారాబాద్/మేడ్చల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో జిల్లాలో 2.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని పౌర సరఫరాల శాఖ లక్ష్యం నిర్దేశించుకోగా, గురువారం వరకు జిల్లాలో 43,008.240 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 120 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాగా, 104 కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం సేకరణ కొనసాగింది. 27 ఐకేపీ, 48 పీఏసీఎస్, 27 డీసీఎంఎస్, 3 ఎఫ్‌పీవో కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. ఈసారి జిల్లాలో 2.50 లక్షల మెట్రిక్ టన్నుల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. అయితే ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల ద్వారా 43 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారు. ధాన్యం ఉత్పత్తులు రావడం నిలిచిపోవడంతో గురువారం వరకు జిల్లాలో 93 కేంద్రాలు మూసివేశారు. 27 కేంద్రాల్లో మాత్రమే ధాన్యం సేకరణ కొనసాగుతోంది. 6 పీఏసీఎస్, 3 డీసీఎంఎస్, ఒక ఎఫ్‌పీవో ఒక ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారు. మూడు రోజుల తరువాత జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయనున్నారు.

రైతుల ఖాతాల్లో రూ.57.31 కోట్లు జమ

జిల్లాలో సేకరించిన 43,000.240 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రైతులకు రూ.94,74,71,527 చెల్లించాల్సి ఉండగా, గురువారం వరకు 26,018.240 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.57,31,81,827జమ చేశారు. ఇంకా 16,990 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన డబ్బులు రైతుల ఖాతాల్లో రూ.37,42,89,700 జమ చేయాల్సి ఉంది. ఈసారి ధాన్యం విక్రయించిన రైతులకు ఎదురు చూపులు లేకుండానే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. మిగిలిన రైతులకు సంబంధించిన ధాన్యం వివరాలను కొనుగోలు కేంద్రాలు, మిల్లర్ల వద్ద అప్‌లోడ్ చేయకపోవడం వల్ల డబ్బులు చెల్లించడంలో జాప్యం చోటు చేసుకుంది. ఆన్‌లైన్‌లో వివరాలు అప్‌లోడ్ కాగానే సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు.

ధాన్యం సేకరణ వివరాలు	వికారాబాద్ జిల్లా	మేడ్చల్ జిల్లా
ధాన్యం సేకరణ లక్ష్యం (లక్షల మెట్రిక్ టన్నులు)	2.12	30 వేల టన్నులు
సేకరించిన ధాన్యం (మెట్రిక్ టన్నులు)	43,008.240	9,838 టన్నులు
విక్రయించిన రైతులు	8,624	1,810
చెల్లించాల్సిన డబ్బులు (రూ. కోట్లలో)	94,74,71,527	21.66
రైతుల ఖాతాల్లో జమైనవి	57,31,81,827	21.66

కేంద్రాలకు తగ్గిన ధాన్యం

ధాన్యం సేకరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చాలా తగ్గింది. ధాన్యం ఉత్పత్తులు బాగా ఉన్నప్పటికీ ఈ కేంద్రాల్లో విక్రయించేందుకు రైతులు అంతగా ఆసక్తి చూపలేదు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల కంటే ఓపెన్ మార్కెట్లోనే ఎక్కువగా ధాన్యం విక్రయించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే ధర కొంత అధికంగా పలకడంతో రైతులు తమ ధాన్యం ఉత్పత్తులను ఓపెన్ మార్కెట్‌కు తరలించారు. ఫలితంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తగ్గింది. ఈసారి ఓపెన్ మార్కెట్లో ధాన్యం కొనుగోలు చేసేందుకు రైస్ మిల్లర్లు, వ్యాపారులు పోటీ పడడంతో ధాన్యానికి మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికింది.

మేడ్చల్ జిల్లాలో 30 శాతానికి మించని ధాన్యం సేకరణ

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ముగిసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది అంచనాలో 30 శాతం కూడా ధాన్యం కొనుగోలు కాలేదు. జిల్లాలో 12 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేశారు. 30 వేల టన్నుల ధాన్యం సేకరణ అంచనా వేసినప్పటికీ కేవలం 9,838 టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగినట్లు అధికారులు తెలిపారు. 1,810 మంది రైతుల నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించారు. వారికి రూ.21.66 కోట్లు చెల్లించినట్లు అధికారులు తెలిపారు. బయట మార్కెట్‌లో ధాన్యంకు డిమాండ్ ఉండటంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించేందుకు ఆసక్తి చూపలేదు.

'చేవెళ్ల-ప్రాణహిత'తో
ఉమ్మడి జిల్లాకు సాగు, తాగునీరు

- గత పాలకుల నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లాకు అన్యాయం
- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- చేవెళ్లలో స్వామి వివేకానందుడి విగ్రహం ఆవిష్కరణ

చేవెళ్ల, జనవరి 12 : చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగు, తాగునీరు తీసుకువచ్చేలా కృషి చేస్తామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వివేకానందుడి విగ్రహాన్ని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డిలతో కలిసి ప్రసాద్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు గత పాలకులు అన్యాయం చేశారని అన్నారు. చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల - ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు తీసుకువచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ ప్రాజెక్టుతో పాటు పాలమూరు ఎత్తిపోతల పథకం రీడిజైన్ చేసి రంగారెడ్డి, వికారాబాద్ ప్రాంతాలకు సాగు నీరందిస్తామని స్పీకర్ తెలిపారు. గత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ ప్రాంతం సస్యశ్యామలం చేయలేకపోయారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో చదువుకున్న యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను సైతం భర్తీ చేస్తామన్నారు. వివేకానందుని జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. యువత స్వామిజీ సందేశాలను తెలుసుకోవాలన్నారు. యువత సన్మార్గంలో ప్రయాణించి దేశ అభివృద్ధికి దోహదపడాలని ఆకాక్షించారు. పరిపూర్ణ వ్యక్తి కావాలంటే మానసిక వికాసం, ఆలోచనలు, శారీరక, బౌద్ధిక, ఆధ్యాత్మిక శక్తి అవసరమన్నారు. అంతకు ముందు చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, మాజీ ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఆధ్యాత్మిక వేత్త బాస్కర యోగిలు మాట్లాడుతూ దేశ స్థితిగతులను మార్చే గురుతర బాధ్యతను యువత తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాల్లోనే భారత దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ భీంభరత్, పీఏసీఎస్ చైర్మన్‌లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, ఎంపీటీసీ సున్నపు వసంతం, మాజీ ఎంపీపీలు, విజయ్‌భాస్కర్‌రెడ్డి, బాల్‌రాజ్, చేవెళ్ల సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి, పంచాయతీరాజ్ ఛాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

ఘనంగా కుడారే హారతి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12 : ఎదులాబాద్‌లోని శ్రీగోదా సమేత శ్రీమన్నార్ రంగనాయకస్వామి దేవాలయంలో శుక్రవారం గోదాదేవికి ఘనంగా కుడారే(గంగానం) హారతి నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవికి 150 కుడారే పాత్రల్లో అమ్మవారికి ప్రత్యేకంగా చేసిన నైవేద్యం, ప్రసాదాలను అమ్మవారికి సమర్పించి. అనంతరం కుడారేలను భక్తులకు పంపిణీ చేశారు. ఉదయం గోదాదేవికి ప్రత్యేకపూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త టీపీ లక్ష్మణాచార్యుల దంపతులకు ముఖద్వార నిర్మాణధాత బట్టె లక్ష్మన్ దంపతులు వస్త్రాలు సమర్పించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు టీపీ గోవిందాచార్యులు, శేషాచార్యులు, అచ్యుతాచార్యులు, అధిత్యాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో కుడారే కార్యక్రమం నిర్వహిస్తున్న పండితులు

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్

వికారాబాద్, జనవరి 12 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రిన్సిపాళ్లు కృషి చేయాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ అన్నారు.శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వికారాబాద్ జిల్లాలోని ఇంటర్మీడియట్ కోర్సులు నిర్వహిస్తున్న కళాశాలల ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి తెలుగు అకాడమీ పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలన్నారు. అకాడమి పుస్తకాలు చదివే విద్యార్థులే పోటీ పరీక్షలలో రాణిస్తారన్నారు. బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించాలని, విద్యార్థుల స్కాలర్‌షిప్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాబోయే ప్రాక్టికల్ , థియరీ పరీక్షలకు కావాల్సిన మౌలిక వసతులలో భాగంగా ఇంటర్నెట్, సీసీ కెమెరాలు, ప్రింటర్, కంప్యూటర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను పక్కడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా ఇంటర్మీడియట్ కోర్సులు నిర్వహిస్తున్న అన్ని జూనియర్ కళాశాలలకు ఈనెల13 నుండి 16వరకు సంక్రాంతి సెలవులను తెలంగాణ ఇంటర్ బోర్డు ప్రకటించిందని దీనిని అన్ని కళాశాలల మెనేజ్‌మెంట్లు పాటించాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్

- ఇప్పటికే 50శాతం పైగా వరినాట్లు పూర్తి
- అందుబాటులో ఎరువులు
- రైతులను వేధిస్తున్న కూలీల కొరత

వడివడిగా..

ఘట్‌కేసర్, జనవరి 12: యాసంగి వరినాట్ల పనుల్లో అన్నదాతలు తలమునకలై ఉన్నారు. గత సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురియడంతో భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో రైతులు వరి సాగుపై దృష్టి సారించారు. ఘట్‌కేసర్ మండలంలోని మూసీపరివాహక ప్రాంతగ్రామాలైన ప్రతాపసింగారం, కాచవానిసింగారం, కొర్రెముల్, చౌదరిగూడ, సాదత్‌అలీగూడ, మక్త, చౌదరిగూడ, వెంకటాపూర్, తెనుగుగూడెం, ఎదులాబాద్, మర్పల్లిగూడ, ఘనాపూర్, బొక్కొనిగూడ, పోతరాజుగూడెం, కొత్తగూడెం గ్రామాల్లో రైతులు సాగు చేస్తుంటారు. ఎగువ గ్రామాలైన కొండాపూర్, ఘట్‌కేసర్, చందుపట్లగూడ, శివారెడిగూడ, యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, పోచారం, అన్నోజిగూడ, గ్రామాల్లో బోర్లు, బావులపై ఆదారపడి పంటలు సాగుచేస్తున్నారు. బోర్లు, బావుల కింద సాగయ్యే వరినాట్లు 90శాతం పనులు పూర్తయ్యాయి. మూసీ పరివాహక గ్రామాల్లోనూ నాట్ల పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 50శాతం వరకు వరినాట్లు పూర్తయ్యాయి.

ఏయేటికాయేడు పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు

వ్యవసాయ ఖర్చులు ఏయేటికాయేడు పెరిగిపోతున్నాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రైతులంతా పొలం దున్నడానికి ట్రాక్టర్లనే వినియోగిస్తున్నారు. బురద పొలం దున్నడానికి గంటకు రూ.1300చొప్పున ట్రాక్టర్ల యాజమానులు వసూలు చేస్తున్నారు. ఎకరం వరినాటు వేయడానికి రూ.6వేల చొప్పున కూలీలు గుత్తకు తీసుకొని పనులు చేస్తున్నారు. అలాగే వ్యవసాయ పనులు చేయడానికి మగవారికి రోజుకు రూ.1000 చొప్పున కూలీ చెల్లిస్తున్నారు. అందరూ ఒకే టైంలో వరినాట్లు వేయడంతో కూలీల కొరత ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. దీంతో కూలీలు అడిగినంత ఇచ్చి పనులు చేయించుకోవాల్సి వస్తోందన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చందుపట్లగూడలో నాట్లు వేస్తున్న మహిళలు

తగ్గుతున్న సాగు విస్తీర్ణం

ఘట్‌కేసర్ మండలంలో రోజురోజుకూ సాగువిస్తీర్ణం తగ్గుతోంది. ఘట్‌కేసర్ మండలం రాజధానికి సమీపంలో ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి డిమాండ్ ఎక్కువగా ఉంది. దీంతో సాగు భూములు సైతం ప్లాట్లుగా మారుతున్నాయి. వరిసాగులో పెద్దగా లాభాలు లేక పోవడంతో పలువురు రైతులు పండ్లతోటలు, కూరగాయాల సాగువంటి పంటలపై దృష్టి సారిస్తున్నారు. దీంతో పాటు కార్పెట్‌గడ్డి సాగు భారీగా విస్తరిస్తున్నది. మండలంలో యాసంగిలో దాదాపు 4వేల ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశం ఉందని అధికారులు అంచన వేశారు. దీంతోపాటు దాదాపు 2వేల ఎకరాల్లో గిన్నిగడ్డి, (పసుగ్రాసం), 500ఎకరాల్లో పండ్లతోటలు పెంచుతున్నారు. 100 ఎకరాల్లో కూరగాయాలు, ఆకుకూరలు సాగుచేస్తున్నారు. నీటిఎద్దడి ఉన్న గ్రామాల్లో కొందరు రైతులు ఆరుతడి పంటలు సాగుచేస్తున్నారు.

సాగు ఖర్చులు పెరిగిపోయాయి



వ్యవసాయంలో ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరుగుతున్నాయి. అన్ని పనులు యంత్రాలతోనే చేయాల్సి వస్తున్నది. గతంలో ఎద్దులతో పొలం దున్నెవాళ్లం.. కానీ మారుతున్న పరిస్థితులతో పశువులను పెంచడం భారంగా మారింది, దీంతో అన్ని పనులకు యాంత్రాలనే వాడుతున్నాం. ఎరువుల కొనుగోలు పెరిగి ఖర్చులు అధికమయ్యాయి.

- వాకిటి ప్రవీణ్‌రెడ్డి, రైతు, బొక్కొనిగూడ

గిట్టుబాటు కావడం లేదు



పెరిగిపోతున్న ఖర్చులతో వ్యవసాయం ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. ప్రధానంగా ప్రకృతి విపత్తులు వచ్చిపడి కోలుకోలేని విధంగా దెబ్బ తీస్తున్నాయి. ఈసారైన గట్టెక్కక పోతామా అనే ఆశతో ముందుకు వెళ్తున్నప్పటికీ ప్రతి పంట నిరాశనే మిగులిస్తున్నది. ప్రభుత్వం కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలి.

-మధు, కౌలురైతు, అనంతారం

50 శాతం నాట్లు పూర్తయ్యాయి



యాసంగి వరినాట్లు జోరురందుకున్నాయి. ఇప్పటికు 50శాతంకు పైగా నాట్లు వేశారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాము. ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. రైతులు ఎలాంటి అవసరం ఉన్న వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

- ఎంఏ బాసిత్, వ్యవసాయ అధికారి, ఘట్‌కేసర్

కులకచర్ల మండలంలో..

కులకచర్ల : వరిసాగుకు బదులుగా తమకున్న నీటి వనరులతో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అయినా రైతులు మాత్రం అవేవి పట్టించుకోకుడండా వరి సాగువైపే మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే కొందరు రైతులు వరినార్లు పోసుకొని నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. రైతులు బోర్లు, బావులు, తమకున్న నీటి వనరులతో ఎక్కువగా వరి సాగు చేస్తున్నారు. దీనికి కారణం రెండేళ్లుగా ధాన్యానికి మార్కెట్‌లో మంచి ధర లభిస్తుండటంతో పాటు ఇతర పంటతో పోల్చితే తక్కువ శ్రమ ఉండటంతో రైతులు వరి వైపే ఆసక్తి కనబరుస్తున్నారు. కులకచర్ల మండల పరిధిలో 9 వేల ఎకరాల్లో వరి సాగు చేయవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు. మిగతా భూమిలో ఆరుతడి పంటలు పెసర, మినుము, వేరుశనగ లాంటి పంటలు సాగు చేయాలని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు


ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీతో జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ

యాలాల, జనవరి 12: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనతోనే మాదిగల భవిష్యత్తు మెరుగుపడుతుందని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక సమావేశాన్ని మండల ఇన్‌చార్జి డప్పు మహేందర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ యాలాల మండల అధ్యక్షుడిగా మేట్టి సూర్యప్రకాష్, అధికార ప్రతినిధిగా కోళ్ళ కృష్ణ, ఉప అధ్యక్షులుగా గొట్లపల్లి నరేష్, వడ్ల రాములు, ప్రధాన కార్యదర్శి కుమ్మరిపల్లి నవీన్, కార్యదర్శులుగా మలిగిరి నర్సింహులు, పోసాని సాయిల, మెట్లు నరేందర్, సలహాదారులుగా మేట్టి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా పకీరప్ప, బలరాం, మల్లేషం, ప్రవీణ్, నరేష్, రాజు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుగ్గప్ప, జిల్లా నాయకులు శ్రీశైలం మాదిగ పాల్గొన్నారు.

20, 21 తేదీల్లో ఎన్నికల స్పెషల్ క్యాంపెయిన్

● ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా



పార్టీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్‌రావు

తాండూరు, జనవరి 12: జనవరి 6వ తేదీన వెలువడిన ఎన్నికల ముసాయిదా ఓటరు లిస్ట్ పరిశీలించి అభ్యంతరాలు, సలహాలు ఇవ్వాలని ఆర్డీవో శ్రీనివాస్‌రావు కోరారు. ఆర్డీవో కార్యాలయంలో గురువారం నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు బీఎల్‌వో వద్ద దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 20, 21వ తేదీల్లో ఎన్నికల స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజులు బూత్‌లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఫిబ్రవరి 8న ఓటరు తుది జాబితా విడుదల చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు తారాసింగ్, మునీరుద్దిన్ ఉన్నారు.

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి


బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

మేడ్చల్ టౌన్, జనవరి 12: ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎంఆర్ కళాశాల వైస్‌చైర్మన్ భూపాల్‌రెడ్డి అన్నారు. కళాశాలలో శుక్రవారం బీటెక్ విద్యార్థులకు నేషనల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో రాణించదలచిన విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యనభ్యసిస్తారని, ఇలాంటి వారు కేవలం ఉద్యోగాలకు పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా మారి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీశైలంరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ కేవీ.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగోళి, గాలిపటాల పోటీలు నిర్వహించారు.

రాష్ట్ర స్థాయి డిబేట్‌లో వికారాబాద్ విద్యార్థి ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జేజే ప్రవీణ్ కుమార్

వికారాబాద్, జనవరి 4: జగద్గిర్ గుట్ట బాలికల పాఠశాల ఘట్కేసర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి డిబేట్ కార్యక్రమంలో వికారాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. రాష్ట్ర స్థాయిలో గురుకుల పాఠశాల నుంచి ఏడవ తరగతి చదువుతున్న వివేకావర్ధన్ ప్రతిభ కనబర్చి మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జేజే ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు వివేక్‌ని అభినందించారు.



యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

విద్యలో అగ్రగామిగా నిలవాలి

» స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, జనవరి 12: తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాను విద్యలో అగ్రగామిగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు. పట్టణంలోని ఆయన నివాసంలో శుక్రవారం యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా విద్యా వ్యవస్థకు కావాల్సిన నిధులు తేవడానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులంతా ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాల పిల్లలు, ఆర్థికంగా కృంగిపోయిన వారి పిల్లలు మాత్రమే చదువుతున్నారని వారి అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వెంకట్ రత్నం, కోశాధికారి మోయిజ్ ఖాన్, జిల్లా శశిధర్, కార్యదర్శులు పవన్‌కుమార్, కృష్ణవేణి, నీలమ్మ, రాములు, రవీందర్, అజయ్ కుమార్, ప్రభాకర్, పరమేశ్, అనిల్, నర్సింహులు, ప్రభాకర్, పరమేశ్, శేఖర్ రాజేష్ పాల్గొన్నారు.



సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

ఘట్‌కేసర్, జనవరి 12: విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఐసీఎస్ అధికారి బోయల్ డేవిస్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్‌లోని రావ్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు తదితర విభాగాల్లో ప్రావీణ్యం పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వి.శేషగిరిరావు, ప్రొఫెసర్ షకీల్ అహ్మద్, విధుర లెర్నింగ్ సీఈవో ఆదిత్యకుమార్, బాల్‌రాజ్‌నాయుడు, సీఐ అశోక్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ రామానాయుడు, సీఈవో సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం శ్రీరంజని, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న హరిప్రియ, రామ్మోహన్

కలెక్టరేట్‌లో ముగ్గుల పోటీలు

మేడ్చల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ శాఖల మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొని ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను డీఆర్‌వో హరిప్రియ, ఏవో రాంమోహన్‌లు ప్రారంభించి పరిశీలించారు. ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన వారికి జనవరి 26న గణతంత్ర వేడుకల సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.



తాండూరులో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్

విపత్తుల రక్షణపై ఎన్‌డీఆర్‌ఎఫ్ మాక్ డ్రిల్

తాండూరు, జనవరి 12: ఆకస్మిక విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్‌డీఆర్‌ఎఫ్ ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఎన్డీఆర్‌ఎఫ్ అదనపు ఎస్పీ దామోదర్ షింగ్ బృందం శుక్రవారం తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మానవ తప్పిదం లేదా ప్రకృతి వల్ల సంభవించే విపత్తులు అగ్ని ప్రమాదాలు, వరదలు సంభవిస్తే ఎలా కాపాడుకోవాలి? వాటిపై ప్రయోగాత్మకంగా ప్రదర్శనలు చేశారు. విపత్తులు సంభవించినప్పుడు అప్రమత్తంతో రక్షణ పొందవచ్చునని ఎన్డీఆర్‌ఎఫ్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ పాల్గొన్నారు.



కేశంపేటలో రోడ్డు విస్తరణ పనులకు మార్కింగ్ ఇస్తున్న ఆర్‌అండ్‌బీ అధికారులు

రోడ్డు విస్తరణ పనులకు మార్కింగ్

కేశంపేట, జనవరి 12: షాద్‌నగర్ నుంచి ఆమనగల్లు డబుల్ రోడ్డు విస్తరణలో భాగంగా.. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులకు మార్కింగ్ చేశారు. శుక్రవారం ఆర్‌అండ్‌బీ డీఈ రవీంద్ర కుమార్, ఏఈ రవితేజ నేతృత్వంలో కాకునూర్ చౌరస్తా నుంచి దళితవాడ వరకు ఉన్న ఇళ్లకు మార్కింగ్ ఇచ్చారు. రోడ్డును 50 ఫీట్ల మేర విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు. విస్తరణ పనులను స్థానిక సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో 77 కిలోల గంజాయి లభ్యం

» ఎక్సైజ్, ఆర్‌పీఎఫ్ పోలీసుల తనిఖీ.. స్వాధీనం

» బెర్త్‌పై బెడ్‌కవర్‌లో వేసుకుని గంజాయి తరలింపు

» నలుగురు నిందితుల అరెస్ట్



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితులు

వికారాబాద్, జనవరి 12: ఒకప్పుడు గంజాయిని తరలించాలంటే బ్యాగులు, సూట్‌కేసులు, లేదా డబ్బాలలో పెట్టి తరలించే వాళ్లను చూశాం... కానీ ఇక్కడ ఏకంగా ఏసీ బోగిలో దర్జాగా వారికి కేటాయించిన బెర్త్‌పై బెడ్‌లా వేసుకుని తరలించారు గంజాయి దొంగలు. ఒడిశా నుంచి ముంబయి వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో ఎక్సైజ్, ఆర్‌పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఒడిశా నుంచి ముంబయి వెళుతున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో శుక్రవారం మధ్యాహ్నం 1గంటల ప్రాంతంలో వికారాబాద్ జంక్షన్‌లో రైలును నిలిపి (రైలు ఇక్కడ ఆగదు) తనిఖీలు చేపట్టారు. ఏసీ బోగిలో పలసా నుంచి పూణె వెళ్తున్న ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లాకు చెందిన నలుగురు వ్యక్తులు లడ్విన్ ఆనంద్, మున్నా వర్దన్, అజిత్ రాయ్, సామియల్ రైకాలు 77 కిలోల గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. వారు బెర్త్‌పై మరో బెడ్‌కవర్‌లో గంజాయిని ఉంచినట్లుగా పోలీసులు గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 20లక్షల విలువైన 77 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సీఐలు రామవీణ, ధన్‌వంత్‌రెడ్డి, ఆర్‌పీఎఫ్ సీఐ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐలు కోటేశ్వర్‌రావు, సిబ్బంది విష్ణు, హన్మంత్, రవి కిరణ్ పాల్గొన్నారు.

పది కిలోల గంజాయి పట్టివేత

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12 : మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధి యంనంపేట్ చౌరస్తా వద్ద 10 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యంనంపేట వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా కారు (టీఎస్ 07 ఎఫ్‌అర్ 6515)లో 10 కిలోల గంజాయి లభించింది. వాహనంలోని వ్యక్తులను విచారించగా కరీంనగర్‌కు చెందిన ప్రణీత్(24), కాకినాడకు చెందిన సతీష్(25), మధుకుమార్(22), పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన శివరాం(28), హనుమకొండకు చెందిన హేమంత్(21)లు ఆంధ్రప్రదేశ్‌లోని అరకు ప్రాంతం నుంచి గంజాయి తీసుకొచ్చి నగరశివారు ప్రాంతాల్లోని కళాశాలల విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి, గంజాయి, కారు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మత్తుపదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ హెచ్చరించారు. గంజాయి రవాణ చేసినా, విక్రయించినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య, మల్కాజ్‌గిరి టాస్క్‌ఫోర్స్ సీఐ భరత్‌భూషణ్, ఎస్ఐలు పురుషోత్తంరెడ్డి, ధన్‌రాజ్, శ్రావణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న చైనా మాంజాలు

'పతంగుల' సంబురం.. కావొద్దు విషాదం

» నిషేధిత చైనా మాంజాతో పొంచి ఉన్న ముప్పు » గాలిపటాలు ఎగరేయడంలో జాగ్రత్తలు తప్పనిసరి

» సంక్రాంతిని పురస్కరించుకొని విచ్చలవిడిగా చైనా మాంజాల విక్రయాలు

మొయినాబాద్ రూరల్, జనవరి 12 : సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు రంగారెడ్డి జిల్లాలో ప్రజలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో యువకులు, చిన్నారులు పతంగులు కొనుగోలు చేసి ఉత్సాహంగా ఎగురవేస్తున్నారు. కాగా, జిల్లావ్యాప్తంగా ఇప్పటికే పతంగుల దుకాణాలు వెలిశాయి. ముఖ్యంగా వ్యాపారులు గాలిపటాలు ఎగురవేసేందుకు వాడే చైనా మాంజా విక్రయాలు యథేచ్ఛగా చేపడుతున్నారు. దాని వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా.. ప్రజలకు

పంజా విసురుతున్న మాంజా

కాగా, సంక్రాంతిని పురస్కరించుకొని పతంగులు ఎగురవేయడంలో భాగంగా చైనా మాంజా పంజా విసురడానికి సిద్ధమవుతోంది. ఎక్కువమంది పిల్లలు ఈ మాంజానే ఉపయోగించేందుకు ఆసక్తి చూపిస్తుండడంతో మార్కెట్లో విచ్చలవిడిగా లభిస్తోంది. కానీ దీనివల్ల జరిగే ప్రమాదాలను ఎవరూ గుర్తించలేకపోతున్నారు. అధికారులు తనిఖీలు చేపట్టడం లేదు. దీన్ని విక్రయించొద్దంటూ ప్రకటనలు జారీ చేసి చేతులు దులుపుకోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. రోడ్డుపక్కనే పతంగులు ఎగరవేస్తుండడంతో మాంజా వాహనదారులకు అడ్డుగా వచ్చి వారి మెడకు చిక్కి ప్రాణాయ స్థితికి వచ్చిన సంఘటనలు మండలంలో ఎన్నో ఉన్నాయి. మాంజా చెట్లు, కరెంటు వైర్లు, బిల్డింగ్‌ల మధ్య ఇరుక్కుపోవడంతో పక్షులకు.. ముఖ్యంగా వాటి కాళ్లకు చుట్టుకొని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.

జోరుగా చైనా మాంజా క్రయవిక్రయాలు

జిల్లావ్యాప్తంగా పతంగుల దుకాణాలు పెద్దమొత్తంలో వెలిశాయి. పలు దుకాణాల్లో చైనా మాంజాను విక్రయిస్తున్నట్లు సమాచారం. కాగా, దుకాణదారులు బేగంబజార్, అబిడ్స్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి మాంజాను తీసుకువచ్చి వ్యాపారం సాగిస్తున్నారు. డిసెంబరులోనే ఢిల్లీ, హరియాణా నుంచి ఈ సరుకును తీసుకువచ్చిన వ్యాపారులు గోదాముల్లో నిల్వ చేశారు. తెలిసిన వారికి చైనా మాంజాను విక్రయిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా, పోలీసులు తనిఖీలు చేపట్టడం లేదు. పండగ రోజు తనిఖీలు ఉండవని సంక్రాంతికి ముందు, తర్వాత రోజు విక్రయాలు సాగించేందుకు దుకాణదారులు సిద్ధమయ్యారు. పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

మాంజా తయారీ విధానం ఇలా..

పతంగులను ఎగురవేందుకు సాధారణ దారాలతో పోలిస్తే చైనామాంజా సౌలభ్యంగా ఉంటుంది. దీన్ని స్థానికంగానే.. సింథటిక్ దారానికి గాజు పొడి, కొన్ని రసాయనాలు కలిపి తయారు చేస్తారు. ఇది చాలా పదునుగా ఉంటుంది. దీనివల్ల పక్షులు, మనుషులకు ప్రమాదం పొంచి ఉండడంతో కేంద్ర ప్రభుత్వం గతంలో దీన్ని నిషేధించింది. అయినా, వాటి విక్రయాలు మండలంలో అనేక చోట్ల జోరుగా సాగుతున్నాయి. చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జాగ్రత్తలు పాటించాల్సిందే..

బహుళ అంతస్తుల భవనాలపై ఉండే వాటర్ ట్యాంకులపై, ప్రహరీలు లేని భవనాల అంచుల వద్ద పతంగులు ఎగురవేసేటప్పుడు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. రహదారి పక్కన, వంతెనలపై వాటిని ఎగురువేయడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయి. కరెంటు తీగలకు చిక్కుకున్న వాటిని తీసే క్రమంలో విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. గుట్టలు, కొండలు, చెట్ల వద్ద ఎగరవేయడం వల్ల పక్షుల ప్రాణాలకు ముప్పు వాటిల్లనుంది. ఏదిఏమైనా పతంగులు ఎగురవేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలి.

తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. భవనాలపై కాకుండా భూమి మీద నుంచి ఎగురవేసేందుకు అవగాహన కల్పించాలి. కరెంటు స్తంభాలు, వైర్లపై నిలిచిపోయిన పతంగుల గురించి శ్రమించకూడదు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు గ్రామాల్లో అవగహన కల్పించాలి.

- ఎండీ ఖాజా పాషా, పీసీసీ మైనార్టీ శాఖ కార్యదర్శి, నక్కలపల్లి, మొయినాబాద్ మండలం

నిబంధనలు పాటించడం తప్పనిసరి



గాలిపటాలను ఎగురవేసే క్రమంలో నిబంధనలు పాటించాలి. నిషేధిత చైనా మాంజాను ఉపయోగించవద్దు. దీన్ని విక్రయిస్తే చర్యలు తప్పవు. భవనాలపై గాలిపటాలను ఎగరేయొద్దు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి స్పీకర్లు, సౌండ్ బాక్సులను ఏర్పాటు చేయకూడదు.

- గుడి పవన్‌కుమార్ రెడ్డి, సీఐ మొయినాబాద్

చెంచుల జీవనోపాధికి సదుపాయాలు కల్పించాలి

» జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

పెద్దేముల్, జనవరి 12: చెంచుల జీవనోపాధికి అధికారులు వారికి అన్నివిధాల సదుపాయాలను కల్పించాలని వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ఈనెల 15న పీఎం జన్‌మన్ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా పెద్దేముల్ మండలం చైతన్యనగర్ గ్రామంలో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇప్పటి వరకు పీఎం జన్‌మన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన వివిధ పనులు, జరగాల్సిన పనులపై సమీక్ష నిర్వహించారు. 15వ తేదీన ప్రధాని మోదీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉన్నందున 24గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. ఆధార్‌కార్డులు, విద్యుత్తు, ఇంటింటికీ నల్లాకనెక్షన్, బ్యాంకుఖాతాలు, కులధృవీకరణపత్రాలు ఇప్పటికే అందించామని, ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా అన్ని సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో తాండూరు ఆర్డీవో శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ లలిత, గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఇందిరా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ, ఎంఎల్‌డీఎం రాంబాబు, మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, జిల్లా సంక్షేమశాఖ అధికారి లలితకుమారి, వ్యవసాయాధికారి గోపాల్, తహసీల్దార్ కిషన్ పాల్గొన్నారు.



కొడంగల్: కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు

డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇప్పించాలి

కొడంగల్, జనవరి 12: డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు 2వేల మందికి ఉద్యోగాలు ఇప్పించాలని కొడంగల్, దౌల్తాబాద్ మండలాలకు చెందిన అభ్యర్థులు బి.నర్సింహారెడ్డి, శైలకుమారి, ఎన్.నర్సింహులు తదితరులు కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి రాసిన వినతి పత్రాన్ని శుక్రవారం కొడంగల్ క్యాంపు కార్యాలయంలో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రత్యేకాధికారి కుంచాల వెంకట్‌రెడ్డికి అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన డీఎస్సీ 1998లో ఉపాధ్యాయ నియామకాల్లో అధికారులు చాలా అవకతవకలకు పాల్పడి అర్హులైన అభ్యర్థుల నియామకం చేయకుండా అక్రమ మార్గాల ద్వారా కొంత మంది నాన్‌లోకల్ అభ్యర్థులను నియమించారని ఆరోపించారు. ఇటీవల ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అక్కడ డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు 4567 మందికి యంటీయస్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జిగా అదనపు కలెక్టర్

వికారాబాద్, జనవరి 12: రాష్ట్ర ప్రభుత్వం 32మంది గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లను తొలగించిన నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జిగా గురువారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ సురేష్‌తో గ్రంథాలయానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల సంస్థ సెక్రటరీ సురేష్ బాబు, డిప్యూటీ లైబ్రరీయన్ కిషన్ పాల్గొన్నారు.



బాధ్యతలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



మంచాల రైతువేదిక వద్ద అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

లాభసాటి పంటలను సాగు చేయాలి

» వ్యవసాయశాస్త్రవేత్త డా.డీబీవీ రమణ

» పత్తిసాగుపై మంచాలలో రైతులకు అవగాహన

మంచాల, జనవరి 12 : లాభసాటి పంటలను సాగుచేసి రైతులు లబ్ధిపొందాలని వ్యవసాయ శాస్త్రవేత్త డీబీవీ రమణ, విజయ్‌కుమార్ అన్నదాతలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పత్తి సంస్థ నాగపూర్ వారి సహకారంతో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంచాల రైతువేదిక వద్ద వివిధ గ్రామాలకు చెందిన రైతులకు అధిక సాంద్రత ఇచ్చే పత్తిసాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో పత్తిసాగు చేపట్టినట్లయితే చీడపీడలు కలగకుండా, అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. సమదూరంలో విత్తనాలను విత్తడం ద్వారా ఎకరాకు 20వేల మొక్కలు నాటవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఏ సత్యనారాయణ, సర్పంచ్ జగన్‌రెడ్డి, ఏవో జ్యోతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



బీఎల్‌వోలతో మాట్లాడుతున్నా ఆర్డీవో

చనిపోయిన వారి ఓట్లను తొలగించాలి

» షాద్‌నగర్ ఆర్డీవో వెంకట మాధవ రావు

కేశంపేట, జనవరి 12: చనిపోయిన వారి ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలని బీఎల్వోలకు షాద్‌నగర్ ఆర్డీవో వెంకట మాధవరావు ఆదేశించారు. శుక్రవారం కేశంపేట మండల పరిషత్ కార్యాయలంలో బీఎల్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటరు నమోదు ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునే ఫారంలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అనంతరం ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. తహసీల్దార్ మీర్ అజాంఅలీ, డీటీ గీత తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు చేయాలి

మాడ్గుల, జనవరి 12 : రైతులు ఆయిల్‌పామ్ సాగు చేసి మంచి లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ అధికారి కనకలక్ష్మి తెలిపారు. మండలంలోని కొల్కులపల్లి గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అన్ని పంటలకంటే ఆయిల్ పామ్ సాగుకు తక్కువ పెట్టుబడి అవుతుందని, ఎక్కువ లాభాలు పొందవచ్చని సూచించారు. మాడ్గుల మండలంలో దాదాపు 1500ఎకరాలు సాగుచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 90శాతం సబ్సిడీపై మొక్కలు, డ్రిప్‌పై 80శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు చెప్పారు. కాగా, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీ ఉంటుందన్నారు. అవగాహన సమావేశంలో వ్యవసాయ విస్తరణాధికారి నవ్య, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ విక్రమ్, సర్పంచ్ అనురాధాకిషన్‌రెడ్డి, నాగిళ్ల మాజీ ఎంపీటీసీ సత్తయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



కందుకూరు : మీర్కాన్‌పేటలో మెడికల్ కళాశాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న వైద్యఆరోగ్యశాఖ బృందం

మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలించిన

వైద్య, ఆరోగ్యశాఖ బృందం

కందుకూరు, జనవరి 12 : కందుకూరు మెడికల్ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని శుక్రవారం రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తహసీల్దార్ కె.గోపాల్ ఆధ్వర్యంలో మండలంలోని మీర్కాన్‌పేట రెవెన్యూ పరిధిలోని 121 సర్వే నెంబర్‌లోని 20ఎకరాల భూమిని అధికారులు పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం సిద్దిపేట మెడికల్ కాలేజీ వైద్యులు విమలతామస్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించినట్లు ఎమ్మార్వో తెలిపారు. ఆమె వెంట డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కిషోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి జీవితం స్ఫూర్తిదాయకం


మేడ్చల్ టౌన్: స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి


వికారాబాద్: వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు


కొడంగల్: రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు


పరిగిలో వివేకానందుడికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్, నాయకులు

మేడ్చల్ టౌన్, జనవరి 12: వివేకానందుడి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వివేకానంద ప్రతిష్ఠ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున స్వామి, రమేష్, దేవ, శేఖర్ గౌడ్, సందీప్‌గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహానికి బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు ఆంజనేయులు, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిలు నివాళులర్పించారు.

మూడుచింతలపల్లి: మండలంలోని కేశవపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనిత, ఎంపీపీ హారిక, సర్పంచులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల్లో వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్, ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు సంగీత ప్రభాకర్‌రెడ్డి, మల్లేష్, రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని మర్రిపల్లిగూడలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవుషాపూర్ సర్పంచ్ ఏనుగు కావేరిమశ్చేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు ఎల్లాని అయిలయ్యయాదవ్ పాల్గొన్నారు.


కీసర: చీర్యాల్ చౌరస్తాలో స్వామి వివేకనందా జయంతి వేడుకలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

కీసర: స్వామి వివేకానంద జయంతి వేడుకలు కీసరలో ఘనంగా జరిగాయి. చీర్యాల్ చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహానికి ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, ఆయా కుల సంఘాల సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కీసర రూరల్: నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో స్వామి వివేకానంద స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీల పరిధి మున్సిపల్ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లు, పాఠశాలల్లో యువజన సంఘాల, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానందుని జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శామీర్‌పేట: దేవరయాంజాల్‌లో గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జిల్లా యూత్ వెల్ఫేర్, క్రీడల శాఖ అధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యూత్ డే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లా యూత్ వెల్ఫేర్, క్రీడల అధికారి బలరామారావు విచ్చేసి స్వామి వివేకానందుచిట చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెద్దేముల్: మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద వివేకానందుని విగ్రహానికి యువజన సంఘం అధ్యక్షుడు కోహిర్ గోపాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు డీవై.నర్సింహులు, వార్డు సభ్యులు ఫయాజ్, సి.పాండు, రంగయ్య, ప్రసాద్, యూసుఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

వికారాబాద్: స్వామి వివేకానంద 151వ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని గ్రంథాలయ ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హన్మంత్‌రావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మాధవరెడ్డి, వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రాంచందర్ పాల్గొన్నారు.

యాలాల: లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా, యాలాల గ్రామాల్లో గల వివేకనందుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, అక్బర్‌బాబా, భీమప్ప, మైనొద్దిన్, అశోక్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బంట్వారం (కోట్‌పల్లి): బంట్వారం, కోట్‌పల్లి మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాండు, మహేందర్, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేట్: టేకులపల్లి గ్రామ బస్టాండ్ చౌరస్తాలో వివేకానంద విగ్రహానికి ఎస్‌ఐ విఠల్‌రెడ్డి, మోమిన్‌పేట్ సొసైటీ చైర్మన్ బి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ డి.శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ రయిస్, యువజన సంఘం సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్‌ఐని నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు నీలి నగేశ్, శ్రీనివాస్, అడివయ్య, బాల్‌రాజ్, రమేశ్ పాల్గొన్నారు.

ధారూరు: నాగసమందర్ గ్రామంలో నిర్వహించిన వివేకానంద జయంతి ఉత్సవాల్లో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.హన్మంత్‌రెడ్డి పాల్గొని వివేకనందుని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బసప్ప, రవి, నాయకులు మల్లారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బషీరాబాద్: వివేకానంద జయంతిని పురస్కరించుకుని రెడ్డిఘణాపూర్‌లో శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షులు నరేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పోటీలు కొనసాగాయి. ఉప సర్పంచ్ వెంకటయ్య పాల్గొన్నారు.

పరిగి: స్వామి వివేకానంద స్వామి జయంతి ఉత్సవాలను వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా జరుపుకున్నారు. పరిగిలోని వివేకానంద విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈవో హరిశ్చందర్, మునిసిపల్ చైర్మన్ ఎం.అశోక్, మారుతికిరణ్, బాబయ్య, శ్రీశైలం, నాయకులు అమర్‌నాథ్, శ్రీశైలం, వెంకటేశ్, శ్రీనివాస్,వెంకటయ్య, నరేష్ పాల్గొన్నారు.

పూడూరు: మండల కేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, సినిమా సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేష్ పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.జంగయ్య, శేఖర్, లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

దోమ: అయినాపూర్ గ్రామంలో శుక్రవారం స్వామివివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మేకల గోవర్ధన్, ఉప సర్పంచ్ పి.బుగ్గయ్య, మేకల బాబయ్య, తలారి వెంకట్రాములు, బి.ఆనంద్, పాండు పాల్గొన్నారు.

కులకచర్ల: వివేకానంద జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రధాన చౌరస్తాలో స్వామివివేకానంద విగ్రహానికి సర్పంచ్ సౌమ్యరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్యగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, బీఎస్ ఆంజనేయులు, కృష్ణయ్య గౌడ్, కుమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చౌడాపూర్, మరికల్ గ్రామాల్లో స్వామివివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు.

కొడంగల్: శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో వికారాబాద్ జిల్లా డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో రవీందర్ యాదవ్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాశారద ఆసుపత్రి వైద్యుడు రాజశేఖర్ ఇమ్యూనిటీని పెంచే హోమియో మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, గోపాల్, కేవీఎం వెంకట్, పాల్గొన్నారు. కాగా, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ యాద్గీర్ రోడ్డులో గల సిద్దార్థ పాఠశాల ఆవరణలో ఆరుగురు చిన్నారులకు దుస్తులు, పండగ సరుకులు అందజేశారు. అదేవిధంగా జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రవీందర్ యాదవ్ రూ.20వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు.

దౌల్తాబాద్: వివేకానంద జయంతి సందర్భంగా బాలంపేట గ్రామంలో ప్రధాన చౌరస్తాలో ఉన్న వివేకానంద విగ్రహానికి బీజేపీ మండల అధ్యక్షుడు సతీశ్‌ముదిరాజ్, తాలూకా కన్వీనర్ కుంద్రు నర్సింహులు, బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా కోషాధికారి పాండురంగం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు జంబులప్ప, శక్తి కేంద్రం ఇన్‌చార్జి సురేశ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘనంగా స్వామివివేకానంద జయంతి

బొంరాస్‌పేట్: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామివివేకానంద జయంతిని మండల పరిధిలోని హకీంపేట్‌లో యువకులు ఘనంగా నిర్వహించారు. గ్రామ యువకులు స్వామివివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వామివివేకానంద యువతకు ఆదర్శనీయమని, యువత ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సిములు, రాములు, ఆనంద్, విజయ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్: చిట్లపల్లిలో వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హరీశ్వర్‌రెడ్డి, ప్రకాశ్, ప్రభాకర్‌గౌడ్, హర్షగౌడ్, నరేశ్, రాజుగౌడ్, రవిగౌడ్, వెంకటయ్య, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

తాండూరు నియోజకవర్గంలో..


తాండూరు: వివేకానందుడికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి నివాళి

తాండూరు: వివేకానందుడి 161వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీ గౌడ్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద పటేల్, మున్సిపల్ వైస్‌చైర్మన్ దీపా నర్సింహులు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, వివేక్, వీరభద్రప్ప, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రత్నమాల, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, డాక్టర్ సంపత్‌కుమార్, నాగప్ప, ప్రభాకర్‌గౌడ్, ఉత్తంచంద్, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నారాయణపూర్ గ్రామంలో స్వామివివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు ఉప్పరి రాజు ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని యువకులకు ఉప్పరి రాజు క్రికెట్ కిట్‌ను అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1, 2, 3 ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం రవీందర్ అధ్యక్షతన ప్రధాని ప్రసంగాన్ని విన్నారు.

ఘనంగా చీకటిమర్ల విశ్వనాథం 103వ జన్మదిన వేడుకలు


విశ్వనాథంకు శుభాకాంక్షలు చెబుతున్న నర్సింహులు గుప్త

వికారాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాజకీయ కురువృద్ధుడు, వికారాబాద్ మాజీ సర్పంచ్ చీకటిమర్ల విశ్వనాథం 103వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లో నార్సింగ్ అల్కాపురి కాలనీలో నివాసముంటున్న విశ్వనాథంను ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ నర్సింహులు గుప్త తదితరులు సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దివంగత నేతలు పీవీ నరసింహరావు, కాసు బ్రహానందరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, టి.అంజయ్య, జి.వెంకటస్వామి సమకాలీకుడైన విశ్వనాథం రాజకీయాల్లో కొనసాగింత వరకు తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. హైదరాబాద్‌లోని ఫతే మైదాన్ క్లబ్ ఫౌండర్లలో విశ్వనాథం ఒకరు కావడం విశేషం. క్లబ్‌ఫౌండర్ సభ్యుల్లో విశ్వనాథం ఒకరు. ఆయన జి.వెంకటస్వామి, టి.అంజయ్యలతో కలిసి ఈ క్లబ్ ఏర్పాటు చేశారు.

'ప్రభుత్వ భూమిని కాపాడాలి'

కీసర, జనవరి 12: ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు ప్రజాభవన్‌లో అధికారులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలోని సర్వేనంబర్ 886, 887, 918లో గల ప్రభుత్వ భూమిని కొంత మంది రియల్టర్లు కబ్జా చేశారని అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ కొల్కూరి మహేష్‌తో పాటు, గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని గతంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలోని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సింగారం నారాయణ, శ్రీశైలం పాల్గొన్నారు.

ధారూరు: ధారూరు శివారులోని మందగడ్డ వద్ద బీసీలకు కేటాయించిన శ్మశాన వాటికను పక్క భూమిని కొనుగోలుదారులు కబ్జా చేసి కడీలు పాతారని ధారూరు ముదిరాజ్ సంఘం నాయకులు శుక్రవారం తహసీల్దార్ భువనేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. ఈవిషయమై ముదిరాజ్ సంఘం నాయకులు రాంనారాయణ, అశోక్, బీసీకులస్థులు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు.

పేదలకు సాయం చేయాలి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12: పేదలకు తోచిన సాయం చేయాలని ఎదులాబాద్ సర్పంచ్ కాలేరు సురేష్, నాయకుడు కానుగంటి శ్రీనివాస్ తెలిపారు. ఎదులాబాద్ పంచాయతీ కార్మికులకు ఆయన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కార్మికులకు నెలకు సరిపడే నిత్యావసరాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు శ్రీనివాస్, గణేష్, ఎండీ ఇక్బాల్, రవి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలి

ఘట్‌కేసర్, జనవరి 12: విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట్రమణారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని రాష్ట్రీయ విద్యా విహార్ పాఠశాలలో శుక్రశారం నిర్వహించిన క్రీడా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న ఆర్వీకేలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జాతీయ ధర్మజాగరణ సహ సంయోజక్ ఆలె శ్యాంజీ, ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బోధనాసిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

తాండూరు జనవరి 12: తాండూరు పట్టణ అభివృద్ధిపై స్థానిక నాయకులు అధికారులతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. 36వ వార్డులో గల సమస్యలను వార్డుల్లో చేయాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక నాయకులతో చర్చించారు. మున్సిపల్ అభివృద్ధిపై పూర్తిస్థాయిలో నివేదిక తయారు చేయాలని, అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మహిళలు అన్నింటా ప్రగతిని సాధించాలి


శామీర్‌పేట: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

శామీర్‌పేట, జనవరి 12: మహిళలు అన్నింటా ప్రగతిని సాధించాలని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ నీరజమైకెల్ పిలుపునిచ్చారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లోని సెంట్ మేరీస్ పాఠశాల్లో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ నీరజమైకెల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కీసర రూరల్: నాగారం మున్సిపాలిటీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మున్సిపల్ పరిధిలోని పలుకాలనీల్లో, సెరినిటీ పాఠశాల్లో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సెరినిటీ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. నాగారం మున్సిపాలిటీ 14వ వార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీలకు చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పాల్గొని విజేతలను ఎంపిక చేసి, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, సెరినిటీ స్కూల్ కరెస్పాండెంట్ జంగిరెడ్డి, బోధనా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ టౌన్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సేయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీ.వీ.రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీలత, అకాడమిక్ డైరెక్టర్ సరోజారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి, పీఆర్‌వో రవి సుధాకర్ పాల్గొన్నారు. అదేవిధంగా క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ దీపికరెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూరు: తాండూరు పట్టణం పోట్లీ మహరాజ్ ఆలయ ఆవరణలో క్రిష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. హరిదాసులు బసవన్న, భోగిమంటలు, గొబ్బెమ్మలు, రంగవళ్ళులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగ విశిష్టతపై ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, విద్యార్థులకు వివరించారు.

ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలి


మాట్లాడుతున్న ఆర్డీవో విజయకుమారి

పరిగి, జవనరి 12: కొత్తగా ఓటరు నమోదు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి కోరారు. పరిగి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఓటర్ల నమోదుపై రాజకీయ పార్టీలతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిచనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా సంబంధిత మండలాల్లో కూడా బూత్‌స్థాయి సహాయకులను కొత్తగా నియామకాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఆనంద్‌రావు, ఎంపీపీ అరవింద్‌రావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో తహసీల్దార్ వెంకటేశం సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్తగా ఓటరు నమోదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రవి, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

వికారాబాద్, జనవరి 12: ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల భద్రపరిచే ప్రక్రియను జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుభాషిణి తరలించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లలో ఏవిధంగా ఎంట్రీ చేశారు? ఆన్‌లైన్ నెంబర్ ఫారంపై రాశారా? లేదా? ఈ వివరాలన్నీ సరిగ్గా నమోదు చేశారా? లేదా ? అని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వికారాబాద్ మండలంలో 9వేల 346 అభయహస్తం, ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. వాటికి ఆన్‌లైన్ నెంబర్ అలాట్ చేశామన్నారు. వాటన్నింటినీ గ్రామాల వారీగారిజిస్టర్‌లో రాసి భద్రంగా సీల్‌చేసి భద్రపరిచినట్లు తెలిపారు.

ముగిసిన ఆన్‌లైన్ ఎంట్రీ

తాండూరు రూరల్: ప్రజాపాలనలో తీసుకున్న 15,385 దరఖాస్తులను అధికారులు శుక్రవారం సాయంత్రానికి ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేశారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీలు ఎనిమిది అనుబంధ గ్రామాలతో 13,252 కుటుంబాలకు అభయహస్తంలో భాగంగా 15,385 దరఖాస్తులు అధికారుల బృందానికి అందించినట్లు తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీవో సుదర్శన్‌రెడ్డిలు తెలిపారు.

సంక్షిప్తంగా..

- **కులకచర్ల:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ స్మిత అగర్వాల్‌ను కులకచర్ల మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లులపై, సమస్యలపై లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.
- **వికారాబాద్:** తెలంగాణ సారస్వత పరిషత్తు చేపట్టిన తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, భాష, సాహిత్యం కళలపై సమగ్ర గ్రంథాల పరంపరలో రూపొందించిన వికారాబాద్ జిల్లా సమగ్ర స్వరూప గ్రంథం ఆవిష్కరణ ఈనెల 17వ తేదీ సాయంత్రం 4గంటలకు వికారాబాద్‌లోని అంబేడ్కర్ భవనంలో నిర్వహించనున్నట్లు పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు.
- **పూడూరు:** సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులు రావడంతో ఊరికి వెళుతున్న ఉద్యోగుల కుటుంబాలు, ఇతరులు ఎవరైనా ఉంటే ముందుజాగ్రత్తలు తీసుకోవాలని పూడూరు మండలం చెన్‌గోముల్ ఎస్‌ఐ గిరి సూచించారు.
- **మేడ్చల్ టౌన్:** మేడ్చల్ మాజీ సర్పంచ్ చిలుక రాజు జయంతి వేడుకలు ఆయన తనయుడు మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మేడ్చల్ కింది బస్తీలో ఘనంగా నిర్వహించారు.
- **శామీర్‌పేట:** తూంకుంట మున్సిపల్ పరిధిలోని హకీంపేటలోని గాంధీ విగ్రహం వద్ద ఈ నెల 13న, శనివారం ఉదయం 9 గంటలకు మహిళా శక్తి షై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు హైమారెడ్డి, కార్యదర్శి రాణిసింహాలు ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

వైభవంగా ఊరడమ్మ బోనాలు



కొడంగల్ రూరల్, జనవరి 12: మండలంలోని ఇందనూర్ గ్రామంలో శుక్రవారం గ్రామదేవత ఊరడమ్మకు బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా గ్రామపురవీధుల మీదుగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

దేవనూర్‌లో రేణుకా ఎల్లమ్మ జాతర

యాలాల: దేవనూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ జాతరలో శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. దేవనూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ దేవత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్‌రెడ్డి, హన్మంత్, మురళీగౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు భీమప్ప, కిరణ్, కాశీం, శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్, వెంకటయ్య గౌడ్, మొగులప్ప పాల్గొన్నారు.

నారుమడిపై అవగాహన

కొడంగల్ రూరల్, జనవరి 12: వరినారు మడి పెంపకం గురించి వ్యవసాయ శాఖ వికారాబాద్ జిల్లా అధికారి గోపాల్ రైతులకు అవగాహన కల్పించారు. పెద్దనందిగామ గ్రామంలో శుక్రవారం క్షేత్రస్థాయిలో రైతుల పంట పొలాలను పరిశీలఇంచారు. రైతులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పావని తదితరులు పాల్గొన్నారు.

నేడు మర్రి చెన్నారెడ్డి జయంతి వేడుకలు

వికారాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ దివంగత డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 105వ జయంతి వేడుకలు ఈనెల 13వ తేదీన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ ఇందిరాపార్కులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ రాక్ గార్డెన్స్‌లో ప్రారంభమయ్యే నివాళుల కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు కోరారు.

క్రైం కార్నర్

ఇసుక డంపుల సీజ్

బొంరాస్‌పేట్, జనవరి 12: అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను బొంరాస్‌పేట్ ఎస్‌ఐ శంకర్ సీజ్ చేశారు. మహంతీపూర్ గ్రామపరిధిలో వ్యవసాయ పొలాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు ట్రాక్టర్ల ఇసుకను గుర్తించారు. వీఆర్‌ఏల సహకారంతో డంపులను సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కులకచర్ల: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను కులకచర్ల పోలీసులు సీజ్ చేశారు. శుక్రవారం ఉదయం మండలంలోని చాపలగూడెం గ్రామసమీపంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను తనిఖీ చేశారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. డ్రైవర్ బాలుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీశైలం తెలిపారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లు సీజ్

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12: అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను పోచారం ఐటీసీ పోలీసులు సీజ్ చేశారు. సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం పోలీస్ స్టేషన్ పరిధి జోడిమెట్ల సమీపంలో మట్టిని టిప్పర్లలో అక్రమంగా రవాణ చేస్తున్నారని రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్లపై, రెండు టిప్పర్లను సీజ్ చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ

పూడూరు, జనవరి 12: మండల కేంద్రానికి చెందిన ఎండీ.అబ్దుల్ మన్నా తన సెల్‌ఫోన్ పోయిందని చెన్‌గోముల్ పోలీసుస్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా ట్రేస్ చేసి సెల్‌ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం బాధితుడికి సెల్‌ఫోన్‌ను అప్పగించినట్లు ఎస్‌ఐ గిరి తెలిపారు.


చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12: గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ, యంనంపేట్‌కు చెందిన బండారి బాల్‌రాజ్(46) స్థానిక శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్నాడు. రోజూమాదిరిగానే ఈనెల 6వ తేదీన కళాశాలకు వెళ్ళి మధ్యాహ్నం సొంత పనిపై ఘట్‌కేసర్‌కు బైక్‌పై వెళ్తుండగా వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో బాల్‌రాజ్‌కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం పీర్జాదిగూడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా శుక్రవారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అయోధ్య రామమందిర అక్షింతల పంపిణీ

బొంరాస్‌పేట్/కొడంగల్ రూరల్/మోమిన్‌పేట, జనవరి 12: ఈ నెల 22న అయోధ్యలో జరిగే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. బొంరాస్‌పేట్‌లో శుక్రవారం భక్తులు భజన కార్యక్రమాలతో అక్షింతలను ఇంటింటికి వెళ్లి అందించారు. అదేవిధంగా కొడంగల్‌లోని ఉడిమేశ్వరం గ్రామంలో ఇంటింటికి రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీను, జనార్దన్, మధు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని రాళ్లగూడుపల్లిలో హనుమాన్ మందిరంలో సర్పంచ్ సావిత్రమ్మ రాములుగౌడ్ అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆశిరెడ్డి అక్షింతలను పంపిణీ చేశారు.

అ'పూర్వ' సమ్మేళనం


22ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

తాండూరు జనవరి 12: స్థానిక విద్యాభారతి స్కూల్ 2001-02 10వ తరగతి విద్యార్థులు శుక్రవారం ఒకేచోట చేరారు. దుర్గా గ్రాండ్ హోటల్ అందుకు వేదికైంది. విద్యార్థులు తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులకు పాదపూజలు చేసి జ్ఞాపికలను అందజేసి పూలతో ఘనంగా సన్మానించారు. సుమారు 22సంవత్సరాలు తర్వాత ఉపాధ్యాయులు మిత్రబృందం ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాభారతి స్కూల్ హెచ్ఎం ప్రభు లింగం, నారాయణగౌడ్, శ్రీనివాస్, భాస్కర్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.